
కథ

# ఆటోలో అమ్మ వెళ్లిపోయింది

- పి. నరసింహారావు



అ, ఆ అంటే అమ్మ, ఆవు అని పిల్లలకు పాఠం చెబుతుంటారు. కానీ మా ఇంట్లో అ,ఆ అంటే అమ్మ, ఆటో అనే అర్థం చెప్పక తప్పదు. ఎందుకంటే ఆటోలో ఎక్కడికయినా వెళ్లడం అమ్మకు ఎంతో ఇష్టం. పైగా అది మా తమ్ముడు నడిపే సొంత ఆటోరిక్షా. కుటుంబమంతా వీలున్నప్పుడు ఆ ఆటో లోనే ప్రయాణించేవాళ్లం.

తమ్ముడు డిగ్రీ చదువుతున్నా ఉద్యోగం దొరక లేదు. నిరుద్యోగంతో ఖాళీగా ఉండలేక ఆటో డ్రయివింగ్ నేర్చుకున్నాడు. స్వంతంగా ఆటో కొనుక్కోడానికి ఎన్నోపాట్లు పడ్డాడు. నేను సహాయం చేసింది చాలా స్వల్పం. మిగతా డబ్బుల కోసం తెలిసిన వారినందరినీ అడిగినా ఫలితం దక్కలేదు. చివరికి ఫైనాన్స్ నుంచి తెచ్చుకుని ఆటో ఓనర్ కమ్ డ్రయివర్ అయ్యాడు. ఎవరినీ యాచించకుండా ఆటోనడుపుతూ డబ్బులు తెచ్చుకునే తమ్ముడ్ని అమ్మ లోలోన మురిసిపోతుంది. పైకి మాత్రం డిగ్రీ చదివినా సరైన ఉద్యోగం దొరకలేదే అని బాధపడేది. నాతో వీలున్నప్పుడల్లా ఏదైనా ఉద్యోగం వాడికి చూడు బాబూ! అని రికమెండ్ చేసేది. నేనూ ప్రయత్నించాను కానీ ఏం దురదృష్టమో వాడి తలరాత ఆటోతోనే సాగుతోంది. వాడికి సాయంగా విశాఖపట్నంలో అమ్మ ఉండేది. ఉద్యోగరీత్యా నేను హైదరాబాద్‌లో ఉండవలసి వచ్చింది.

రెండు మూడేళ్ల క్రితం వరకు మేమంతా విశాఖపట్నంలోనే కలిసి ఉండేవాళ్లం. డెయిలీ పేపర్‌లో నా ఉద్యోగం. కుటుంబంలో దేనీ లోటు ఉండేదికాదు. అమ్మా చేతుల మీదుగానే అన్నీ జరిగేవి. అమ్మ మాటకు తిరుగుండేది కాదు. అజమాయిషీతో పాటు ఆప్యాయతతో ఆమెకు ఆమే సాటి. ఎవరు వేళకు ఇంటికి రాకపోయినా రాత్రంతా మేల్కొని చూస్తుండేది. నేను రాత్రి 2గంటల

వరకూ ఆఫీసులే ఉండేవాడిని. నేను ఇంటికి వచ్చాకనే అమ్మ మంచంపై నడుం వాల్చేది. ఎందుకమ్మా ఇంతవరకు కూర్చుంటావు? పడుకోవచ్చుకదా! అని గదమాయించేవాడిని. నిద్రపట్టడం లేదు బాబు అనేది.


ఇల్లంతా పచ్చని చెట్టులా కళకళలాడేది. నాకు ఇద్దరు తమ్ముళ్లు. నలుగురు చెల్లెళ్లు. మా ముగ్గు రన్నదమ్ములం కలిసే ఉండేవాళ్లం. రెండో తమ్ముడు తన గదిలోంచి బయటకు వచ్చేవాడు కాదు. పెళ్లాం కనుసన్నల్లో మసలేవాడు. పైకి మేక పోతు గాంభీర్యం చూపేవాడు. వాళ్లు ఇద్దరు తప్ప మిగతా మేమంతా కలిసే భోంచేసేవాళ్లం. ముచ్చటలే ముచ్చట్లు. అమ్మ తన పాతకాలం కబుర్లు చెబుతుంటే వినాలనిపించేది. నిద్రపట్టేవరకూ అమ్మ చుట్టూ కూర్చుని ఆసక్తిగా వినేవాళ్లం.

చెల్లెళ్లకు పెళ్లిళ్లు అయిన తరువాత రెండో తమ్ముడు వేరు కాపురం పెట్టాడు. అదినచ్చక అమ్మ ఎంతో బాధపడేది. రానురానూ తమ్ముడు ఇంటికి రావడం తగ్గించేశాడు. అమ్మ మనసు ఊరుకునేది కాదు. రోజూ ఏదోక సమయంలో వాడినే తలంచుకునేది. చూడ్డానికి రావడం లేదని కంటతడిపెట్టేది. ఇంటిలో ఏ కార్యక్రమం జరిగినా పట్టుపట్టి పిలిస్తే కానీ తమ్ముడు వచ్చేవాడు కాదు.

మూడో తమ్ముడి పెళ్లి కుదిరింది. ముహూర్తం నిర్ణయమైంది. నేను, రెండో తమ్ముడు పెళ్లి సన్నాహాలపై చర్చకు కూర్చున్నాం. చెల్లెళ్లు, బావలు అంతా చర్చలో కూర్చున్నారు. పెళ్లి ఖర్చంతా మా ఇద్దరమే భరించి మూడో వాడిని ఓ ఇంటివాడిగా చేస్తే బాగుంటుందని పెద్దలు బాధ్యతలు గుర్తుచేశారు. రెండో తమ్ముడు పెద్దల మాటలకు ఒప్పుకోలేదు. ఎవరేమనుకున్నా తన దగ్గర అంత స్తోమత లేదని నిర్మొహమాటంగా తేల్చేశాడు. అమ్మకు కోపం వచ్చింది. వాడికి ఉద్యోగం సద్యోగం చూడలేదు సరికదా ఆటో కొనుక్కోడానికి కూడా సాయపడలేదు. చివరికి దిక్కులేని వాడిలా వదిలేశారు అని కేక లేసింది. అమ్మను శాంతపరచడం కష్టసాధ్యమయింది. "మీరెవరూ నడుంకట్టుకోకపోతే నేను ముష్టెత్తి వాడి నెత్తిపై అక్షింతలు వేయిస్తాను" అమ్మ బోరున విలపించింది. రెండోవాడు పట్టించుకోకపోతే పెళ్లి ఆగి పోతుందా! నేను ఉన్నాను కదమ్మా అని అమ్మకు సర్దిచెప్పవలసి వచ్చింది.

ఆ పెళ్లి జరిగిన తరువాత నాకు హైదరాబాద్ ట్రాన్స్ఫర్ అయింది. నాతో హైదరాబాద్‌కు అమ్మను తీసుకెళ్లావని ఎంతో ప్రయత్నించాను. అంత దూరం పరాయి ప్రాంతం రాలేనుబాబూ! తమ్ముడిది కొత్త కాపురం వాళ్లకు సాయంగా ఇక్కడే ఉంటానని విశాఖలోనే ఉండిపోయింది. అమ్మలేకుండా హైద రాబాద్‌కు మకాం మార్చడం నన్ను ఎంతో బాధించింది. రెండు నెలలకోసారి విశాఖపట్నం వెళ్లి అమ్మను చూసి వచ్చేవాడిని. అప్పుడప్పుడు అమ్మ చెల్లెళ్ల దగ్గర ఉంటుండేది. అక్కడ నుంచి ఆటోపై అమ్మను తమ్ముడు తీసుకువచ్చేసేవాడు.

ఈ లోగా మారెండో తమ్ముడు విశాఖపట్నం చివరలో ఇల్లు కట్టుకున్నాడు. ఈ విషయం అమ్మకు తెలీదు. ఎవరో మా అమ్మకు ఆ విషయం చెప్పారు. కన్నకొడుక్కి తాను పరాయిదాననయ్యానా! అని కుమిలికుమిలి ఏడ్చింది. మేమంతా ఆమెకు ఎన్ని



విధాలుగా చూసినా తమ్ముని కోసమే ఆరాటపడేది.
ఎప్పుడైనా రాకపోతాడా? నా శవాన్ని మోయడానికైనా వస్తాడు కదా! అని విరక్తితో మాట్లాడేది. వాడు పిలవక పోయినా కొడుకే కదా వెళ్లి చూసి రావమ్మ అని ఇరుగుపొరుగువారు అంటుండేవారు. నా ప్రాణం పోవాలి కానీ వాడి గుమ్మం ఎక్కుతానా? అని భీష్మించేది ఎంత అల్లాడినా తమ్ముడి జాడ లేదు. ఆటోలో మన ఇద్దరం అక్కడకు వెళ్లి వద్దామమ్మా అని మూడో తమ్ముడు అప్పుడప్పుడు అంటుండే వాడు.. నువ్వు వెళ్లాలనుకుంటే వెళ్లు. నన్ను మాత్రం రమ్మనకు, "ఈవేళ కాకపోతే రేపయినా మీరంతా కలుపుకుంటారు. ఈ ముసలిదేకదా మీకు అడ్డు!" అని దెప్పి పొడిచేది.

రోజు రోజుకీ అమ్మ ఆరోగ్యం దెబ్బతింటోంది. డాక్టర్లు చూసి ఈమెకు ఏం జబ్బులేదమ్మా ఎవరి మీదనో బెంగ బెట్టుకుందని చెప్పేవారు. తన సుస్తీ విషయం నాకు అమ్మ తెలియనిచ్చేది కాదు. "ఎక్కడో దూరంగా ఉన్నాడు. చీటికీ మాటికీ ఎలా రాగలడు? అంతవరకు వస్తే చెబుదురుకానిలే" అని అమ్మ అందరినీ వారించేది. సుస్తీ అంటూ లేకపోయినా మనోవ్యాధితో అమ్మ మంచం పట్టింది. బాగా శుష్కిం చింది. ఆస్పత్రిలో చేర్చవలసి వచ్చింది. ట్రీట్‌మెంట్ చేస్తున్నా నయం కావడం లేదు.

ఆ రోజు రాత్రి 12 గంటలయింది. విశాఖపట్నం నుంచి మా మూడో తమ్ముడు ఫోన్ చేశాడు. ఆ సయమంలో డ్యూటీలో ఉన్నాను. అమ్మ పరిస్థితి బాగాలేదు నువ్వొకసారి వస్తే బాగుంటుందని చెప్పాడు. అసలేం జరిగింది? ఇంతవరు ఎందుకు చెప్పలేదు? ఇలా ఎన్ని ప్రశ్నలు వేసినా ప్రయోజనం ఏముంది? వెంటనే విశాఖ పట్నానికి బయలుదేరాను. అక్కడికి మరనాడు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకోగలిగాను. ఆస్పత్రికి వెళ్లి చూస్తే మంచంపై నీరసంగా అమ్మ కనిపించింది. తమ్ముడు చెల్లెళ్లు అంతా అక్కడే ఉన్నారు. నన్ను చూడగానే అమ్మ కన్నీళ్లు పెట్టుకుంది. సరిగ్గా మాటలాడలేక పోయింది. ఇక బతకనన్న విషాదం, ఆవేదన ఆమెకళ్లల్లో తొణికిసలా డుతున్నాయి. ఆమెముఖాన్ని తీక్షణంగా చూడ లేక పోయాను. స్వర్గం చేజారిపోతున్నట్లు తోచింది. అమ్మను దగ్గరకు చేర్చుకుని గుండెకు హత్తుకు న్నాను. అలాగే అమ్మ ఉండిపోవాలని కోరుకున్నాను.



రాత్రంతా ఆస్పత్రిలోనే ఉన్నాను. నర్సులూ, డాక్టర్లు వస్తున్నారు. నాడి చూస్తున్నారు. ఇంజక్షన్లు చేస్తున్నారు. ఎలాగుంది డాక్టర్ మా అమ్మ పరిస్థితి? పెద్ద వయస్సు కదండీ ఇలాగే ఉంటుంది. ఫరవా లేదంటారా? కండిషన్ సీరియస్గానే ఉంది. రేపటివరకు చూద్దాం అని డాక్టర్ నాభుజం తట్టి వెళ్లిపోయారు. ఆమెకు రక్తం లేదు. రేపు

రాత్రంతా ఆస్పత్రిలోనే ఉన్నాను. నర్సులూ, డాక్టర్లు వస్తున్నారు. నాడి చూస్తున్నారు. ఇంజక్షన్లు చేస్తున్నారు. ఎలాగుంది డాక్టర్ మా అమ్మ పరిస్థితి? పెద్ద వయస్సు కదండీ ఇలాగే ఉంటుంది. ఫరవా లేదంటారా? కండిషన్ సీరియస్గానే ఉంది. రేపటివరకు చూద్దాం అని డాక్టర్ నాభుజం తట్టి వెళ్లిపోయారు.

ఎక్కిస్తారు. మీరెవరో ఒకరు బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తం ఇవ్వండని నర్సు చెప్పింది. రాత్రి ఒంటి గంటయింది. బ్లడ్ బ్యాంకుకు వెళ్లాం. "ఈ రాత్రి పూట ఎవరుంటారండి?
రేపు ఉదయం రండి" అని కౌంపొండర్ మమ్మల్ని వెనక్కు పంపేశాడు.

ఆస్పత్రి వరండాలో అలానడుం వాల్చేను. మగత నిదురతో కళ్లు మూసుకొంటున్నాయి. మమ్మల్ని అమ్మ ఎంత కష్టపడి తీర్చిదిద్దిందో ఆనాటి సంఘటనలన్నీ కలలా కనిపించాయి. మూడో తమ్ముడు నా పక్కకు వచ్చి "బాబూ!" అమ్మ పిలుపు. ఉలిక్కిపడి చూశాను. అమ్మ నా పక్కనే కూర్చుని ఉంది. "ఎంతో నీరసంగా ఉన్నాను ఎందుకమ్మా ఇక్కడికి వచ్చావు. నేను అక్కడకు వచ్చేవాడినికదా! నీ నిద్రపాడు చెయ్యడమెందుకని ఇక్కడకు వచ్చాను బాబూ! చూశావా రెండో తమ్ముడు నన్ను చూడ్డానికి ఇంత వరకు రాలేదు. సరే వాడికి అమ్మ విషంగా మారింది. రాకపోతే పోనీ...మీరెవరూ వాడిని కోరి పిలవ కండి. నేను చచ్చిన తరువాత వస్తాడేమో! ఎందుకమ్మా అంత బాధపడతావు. రేపు ఉదయం మాట్లాడు దాం వెళ్లి పడుకో...ప్రశాంతంగా ఉండు. అమ్మ నా మాటలను వినిపించుకోలేదు. నీ చిన్న తమ్ముడి బతుకుపైనే నా బెంగ. ఆటోతో ఏం ఈదులాడగలడు? వాడికి నువ్వే దిక్కు వీలయినప్పుడు చేతనైనంత సాయం చెయ్యి. అది పుణ్యమే తప్ప నష్టంకాదు. నీకూ నీపిల్లలకు ఆ ఏడు కొండలవాడు చల్లగా చూస్తాడు. నా గురించి మీరెవరూ బాధపడవద్దు. నా మందులకు డబ్బులు లేకపోతే నా దగ్గర అయిదు వందలున్నాయి. అవి ఖర్చు పెట్టండి. ఆ డబ్బులు నువ్వు ఇచ్చినవే, పండగకు చీర కొనుక్కోమని నా చేతిలో పెట్టావు గుర్తు లేదా? ఇకనాకేం చీరలు అక్కరలేదు. మీరంతా చల్లగా ఉంటే అంతేచాలు. నీకు నిద్ర ముంచుకొచ్చేస్తుంది పడుకో." "ఇప్పుడెలాగుందమ్మా!" ఎన్నాళ్లు ఇలా ఉటానో" సరే పడుకో...రేపు ఆటోపై నన్ను ఇంటికి తీసుకెళ్లండి. ఇంటిని చూసి ఎన్నాళ్లయిందో..." అని అమ్మచెప్పి వెళ్లిపోయిది.

→

ప్రపంచంలో ఎక్కువగా చిత్రాల్ని నిర్మించే దేశం మన భారతదేశమే. 1896లో ఒక ఫ్రెంచ్ కంపెనీ తొలిసారి ముంబైలో ఒక కదిలే ఫిల్మ్‌ని చూపి సిన్మా ప్రపంచానికి శ్రీకారం చుట్టింది. 1907లో తొలిసారి భారత్‌లో, కలకత్తాలో సిన్మాహాల్‌ని నిర్మించారు.

మనదేశంలో తయారైన తొలి రంగుల సిన్మా (1937లో) కిసాన్ కన్యా. తొలి టెక్నికలర్ ఫిల్మ్ 1952లో నిర్మించిన "ఆన్. తొలి బ్లాక్ అండ్ వైట్ సిన్మా 1957లో నిర్మించిన కాగజ్ కేఫూల్. తొలి కలర్ సిన్మా స్కోప్ చిత్రం 1961లో నిర్మంపబడ్డ ప్యార్‌కీ ప్యాసా.

టి.వి. కళాకారిణి తబసుమ్ తన 3వ ఏటనే బుల్లి తెరపై అడుగుపెట్టి 55ఏళ్లుగా దాన్నే అంటి పెట్టుకునుంది. మొగలే ఆజం, మదర్ ఇండియా, షోలే మైలు రాళ్లుగా నిల్చిన చిత్రాలు గంగా కీలహరే సిన్మాలు ధర్మేంద్రతో మన సావిత్రి నటించింది, కేవలం 36గంటల్లో తయారైన హిందీ సిన్మా "36ఘంటేధీ"



# తొలి చిత్ర విశేషాలు



1954లో తయారైన జాగృతి సిన్మాలోని బాల కళాకారుడు రాజ్‌కుమార్ రాత్రికి రాత్రే పాపులార్టీ పొందాడు. కానీ అతను మళ్లీ ఏ సిన్మాలోనూ నటించలేదు సుమా! 300 వారాలు ముంబై మరాఠా మందిర్ సిన్మా హాల్లో ఆడిన హిందీ సిన్మా "దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే". షోలే 286 వారాలు హౌస్‌ఫుల్‌గా ఆడించి హిందీ చిత్ర సీమలో ఇప్పటి దాకా బాగా పాపులర్‌గా ఉన్నవాడు కేవలం అమితాబ్‌బచ్చన్ మాత్రమే. అతని తొలి సిన్మా "సాత్ హిందుస్తానీ".

చెల్లివచ్చి నన్ను గట్టిగా తట్టిలేపితే కానీ మెలకువ రాలేదు. అన్నయ్యా అమ్మ అదోలా ఉంది. రావచ్చి చూడు. తమ్ముడూ నేనూ వెంటనే మంచం దగ్గరకు వెళ్లి చూశాం నిశ్శబ్దం. ఇప్పుడే కదమ్మా నా దగ్గరికి అమ్మ వచ్చి మాట్లాడింది. నీ దగ్గరకు రావడమేమిటి అన్నయ్యా. రాత్రంతా మంచం దగ్గర నేనేకదా ఉన్నాను. చెల్లిమాటలు అర్థంకాలేదు. ఇంతసేపూ నాతో మాట్లాడిన అమ్మ ఇలా నిశ్శబ్దంగా ఉందేమిటి? డాక్టర్‌ను వెళ్లి తీసుకొచ్చాం.

"సారీ! బాడీని ఇంటికి తీసుకెళ్లండి" డాక్టర్ చెప్పాడు. నా గుండె హఠాత్తుగా ఆగిపోయినట్టయింది. రాత్రి నాతో మాట్లాడింది నిజంగా అమ్మకాదా? అమ్మ రూపంలో వచ్చిన దేవత. పంచభూతాలతో కలిసి పోయే ముందు కడసారి నా గుండె తలుపులను తట్టిలేపిన ఆమె మాటలు ఇంకా చెవుల్లో ధ్వని స్తూనే ఉన్నాయి. ఆ సమయంలో అక్కడ మేం ముగ్గురమే ఉన్నాం. అమ్మను ఎలా ఇంటికి తీసుకెళ్లాలి. .

వెళ్లిటాక్సీ తేడానికి బయలుదేరుతుంటే తమ్ముడు చెయ్యిపట్టుకుని ఆపాడు. ఎందుకన్నయ్యా నా ఆటో ఉంది కదా! వెక్కి వెక్కి ఏడుస్తూ తమ్ముడన్నాడు. కష్టమవుతుందేమో అన్నాను. అమ్మను తీసుకెళ్ల డానికి కష్టమెందుకు? పరాయి టాక్సీ అంటే అమ్మకు అసలే ఇష్టం ఉండదు. నా ఆటో అంటేనే ఆమెకు ప్రాణం ఇక తమ్ముడు మాట్లాడలేకపోయాడు.

చెల్లీ మేమిద్దరం కలిసి ఆటోలో అమ్మను చేర్చగలిగాం. నా గుండెకు అమ్మను హత్తుకుని గట్టిగా పట్టుకుంటే నడుం జారిపోకుండా చెల్లి ఒడిసి పట్టుకుంది. అమ్మ చెంగుముడి గట్టిగా తగిలింది. ఏమిటా అని విప్పిచూశాం. చిన్న పర్సులో చీటీతోపాటు 500 రూపాయల నోటు కనిపించింది. చీటీలో తమ్ముడి పేరున అమ్మరాసిన అక్షరాలు ఉన్నాయి "నువ్వు పేదవాడివి. ఆటోతో బతుకుబండిని ఎలా నెట్టుకొస్తున్నావో ఆ భగవంతుడికే తెలుసు. పైగా నీ తలకు మించిన భారంగా నేను తయారయ్యాను. ఈ ముసలి ప్రాణానికి అన్నీ ఖర్చులే. ఏ క్షణంలో ఇది ఊడుతుందో ఎవరికి తెలుసు? చీర కొనుక్కోమని అన్నయ్య పండగనాడు నాకు డబ్బు ఇచ్చాడు. ఎప్పుడైనా సమయానికి ఆదుకొంటుందని దాచాను. సుస్తీలో ఉన్నప్పుడు ఈ చీటీ రాసి పెట్టుకున్నాను. ఈ విషయం అన్నయ్యకు తెలియనివ్వకు. బాధపడతాడు అని రాసి ఉంది. మా గుండెల్ని పిండేసిన వేదన. ఏడుపు ఆపుకోలేక చెల్లి భోరుమంది. ఆటో స్టార్ట్ అయ్యింది. ఎదురుగా మా రెండో తమ్ముడు, ఎలా తెలిసిందో ఆటో దగ్గరకు గబగబా వచ్చాడు. ఏమయిందని అడుగుతున్నా ఎవరూ ఏం చెప్పలేని పరిస్థితిలో ఉన్నాం "ఇంటికిరా" అని చెప్పాను. ఆటో కదిలింది. ఆటోవైపు బిత్తరగా చూస్తున్నాడు రెండో తమ్ముడు.